RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P., INDIA. Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 17
ఎడిటర్ : వై.కనకరాజు
2016 ఏప్రిల్ 16-30
పేజీలు : 8

PUBLISHED FROM VISAKHAPATNAM
CHRISTAVANAADU WhatsApp : 8333012184

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు


అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★




## అభిషిక్తుడు

ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ★
ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు
మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★

**'మెస్సీయా'** అనుపదానికి మారు రూపమే 'అభిషిక్తుడు' లేక 'క్రీస్తు'. సుమారు 2వేల సంవత్సరాలకు పూర్వము ఇశ్రాయేలు ప్రజలు బానిసత్వంలో ఉంటూ జీవనపరమైన ఇబ్బందులు ఎన్నో ఎదుర్కొనేవారని చరిత్రను పరిశీలిస్తే అర్థమవుతుంది. ప్రభువైన యేసుక్రీస్తు జన్మించక మునుపు ప్రవక్తల లేఖనాలను నమ్మిన ఇశ్రాయేలీయులు మెస్సీయా (అభిషిక్తుడు) కొరకు ఎదురుచూసేవారని చరిత్ర తెలుపుతుంది. 'అభిషిక్తుడు' రావాలని, ఆయన వస్తే తమ కష్టాలు తీరుతాయని నమ్మకం కలిగి వారు జీవించేవారు. 'అభిషిక్తుడు' ఇశ్రాయేలీయుల విరోధులపై జయించి వారిని బానిసత్వం నుండి విడిపించి స్వతంత్రులునుగా చేస్తాడని ప్రగాఢ విశ్వాసం కలిగి ఉండేవారు. అటువంటి నిరీక్షణ కలిగిన రోజుల్లో ప్రభువైన యేసుక్రీస్తు జన్మించారు. ఆయన పుట్టక ముందే దేవదూతచే స్వప్నమందు మరియ భర్తయైన యోసేపునకు ఆయన జన్మయొక్క పరమార్థం బోధింపబడినట్లు లేఖనాల యందు చూస్తాం.

**అతడు ఆ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై- దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుట భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది; ఆమె ఒక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను. ★**

2



అనుభవం కాదు కావలసింది...
'జ్ఞానం' కావాలి !
-స్వామి సుందర చైతన్య



దేవుని నుండి నిన్ను దూరంచేసేది దేవుడు ఇచ్చినది కాదు. సాతానిచ్చినదే! అది ఉద్యోగమైనా, వ్యాపారమైనా, మరేదైనా...
సామ్యూల్ ఆర్.పట్టా
హైద్రాబాద్



ఇల్లంటే ఇంట్లో వస్తువులు కాదు!
ఇల్లంటే మనుష్యులు
- కృష్ణ, గంగ మంగ సినిమాలో

## ఆస్తుల అమ్మకాల్లో...
# డా. విల్సన్ ప్రమేయం లేదు!



డా.టి.విల్సన్ (విశాఖపట్నం)

రాజమహేంద్రవరంలో క్రైస్తవ ఆస్తుల అమ్మకం వార్తపై డా.టి.విల్సన్ (విశాఖ) మరియు కుటుంబీకుల స్పందించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి...!

బిషప్ జోసఫ్ (లేటు) నాడు ఓ దర్శనంతో సేవ ప్రారంభించారు. అప్పటికే ఆయన ప్రభుత్వోద్యోగం చేసేవారు. ఉద్యోగం చేస్తూనే బిషప్ జోసఫ్ దంపతులు చేస్తున్న సేవ విస్తరించేందుకు విదేశీ మిషనరీల సహకారమందింది.

5

సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఎ. ప్రభుకిరణ్ గారి
సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం
ఆకాశ ధాన్యం
(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం రూ. 350/- మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి
SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)




వివరాలకు :
09502828025

T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027

# మినిస్ట్రీలు... మేడిపళ్లేనా!

మేడిపండు పొట్టవిప్పి చూస్తే పురుగులుండన్నది చిననాడే మనం నేర్చుకున్న పద్యభావం. నేడు పరిచర్యలు చేస్తున్నామన్న మినిస్ట్రీల్లో అత్యధికం మేడిపండు కోవకే చెందుతాయన్నది ఆయా మినిస్ట్రీలతోనే చాలా విధాలుగా సంబంధాలున్న వారి సాక్ష్యాలు. మినిస్ట్రీల అధిపతులు ఈ విషయంలో జాగ్రత్తపడాలి. సరిచేసుకోవాలి. లేకుంటే సర్వ నాశనం తప్పదంటున్నారు బైబిల్‌లో దేవుని మనసెరిగిన విశ్వాసులు, క్రైస్తవేతరులు కూడా. దొరల సొమ్ములతో సక్రమ సేవ చేయని ఎన్నో మినిస్ట్రీలు ఇప్పటికే సర్వనాశనమయ్యాయి. జాగ్రత్త సుమా!

# మనలో ఎందరికిది తెలుసు!




1631లో ఇంగ్లండ్‌లో ప్రచురించిన బైబిల్ గ్రంథాల్లో ప్రచురణకర్తల నిర్లక్ష్యం వల్ల 'వ్యభిచారం చేయవచ్చు' అనే అర్థం వచ్చే వాక్యం ప్రచురితమైంది. ఈ వాక్యం ఉన్న గ్రంథాలు ప్రపంచవ్యాప్తంగా పదకొండు మాత్రమే ఉన్నాయి. వీటిని 'వికెడ్ బైబిల్స్' అంటారు.

'క్రైస్తవనాడు' పేపర్లు మీరు మిస్సయ్యారా? అయితే ఈ వెబ్‌సైట్‌ను దర్శించండి
**www.christavanaadu.weebly.com**



## బిజెపి ప్రభుత్వం పడిపోతుంది : పి.డి.సుందర్రావు

(వివరాలు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో)

Living Word Theological College
College : Plot No. 152, Netaji nagar, Kapra, A. S. Rao Nagar, Hyderabad.T. S.
Office: # 101, YMCA Complex, Secunderabad - 500 003, T. S.

Are you Born Again and have the call of God upon your life?
Do you have Passion to win souls for Christ ?
Do you want to get thoroughly equipped by the word of God ?
Join now
Hurry Up...!! Limited Seats Available..!!
Register before its too late..!!

Courses Offered :
C. Th
B. Th
( Telugu & English Media)
Course Duration :
2 Years (Residential)
Eligibility :
S. S. C Pass, Intermediate and Above.

For Application & Prospectus Contact :
Registrar
040 - 27804433

Our specialities :
Highly qualified & experienced professors
Homely Atmosphere,
On field training, fully equipped Library

For more details contact : Rev. Dr. Dhanraj Kota, Director, 9849272313



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వివరములకు : 9 666 444 222

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# మంచి ఫలాలు ఫలించాలి

**లో**కంలో ప్రతి వ్యక్తి మంచిఫలాలనే తన బ్రతుకులో కనబర్చాలి. అందుకు విరుద్ధంగా అనేకులు విష ఫలాలనే లోకానికందిస్తున్నారు. అందుక్కారణం వారు అట్టి వారగుటయే! మంచి ఫలము అనేక మంచి విత్తనాలిస్తుంది. తద్వారా మంచి ఫలాలిచ్చే వారి సంఖ్య పెరుగుతుంది. చెడు ఫలము అదే లక్షణం కలిగుంటుంది. కాబట్టి చెడు విస్తరించకుండేట్లు జాగ్రత్తపడాలి. లేకుంటే లోకం నాశనం వైపు వేగంగా వెళ్తుంది. ఇప్పటికే చరిత్రలో ఎందరి గురించో వ్రాయబడింది. కొందర్ని మన తరమూ ఎరుగుదుము. చెడు ఫలమైన ఒక వ్యక్తే ఎంతో వినాశనం కల్గిస్తే మరి వారి సంఖ్య ఎక్కువైతే? అమ్మో, ఆ సంగతి తలంచుకుంటేనే ఒళ్లు గగుర్పొడుస్తుందెవరికైనా. కాబట్టి చెడు ఫలం వంటి వ్యక్తులు లోకానికి కల్గించిన నష్టాన్ని, కష్టాన్ని మనం మరచి, మంచి ఫలాలు ఫలించే వారిగా మనమంతా ముమ్ముందుకు సాగాలి. అపుడే లోకానికి శాంతి, సమాధానము వస్తుంది. శాంతి, సమాధానాలు రావాలంటే ముందుగా మనలోనే ఆ మార్పు కన్పడాలి. ఆ మార్పే కుటుంభీకుల్లో ప్రతిఫలిస్తుంది. తద్వారా విశ్వానికి శాంతి, సమాధానాలు దానంతటవే వస్తాయి. అందుకోసం అనవసర ఖర్చులతో కూడుకున్న ఏ కార్యమూ అక్కర్లేదు. తలిదండ్రులు దైవభక్తి కలిగుండి, దైవచిత్తాన్ని నిరంతరం ఎరుగుతుండాలి. తామెరిగిన దాన్ని ఆచరణలో చూపాలి. అదే బిడ్డలకు మాదిరి కావాలి. అలాంటి పెంపకంలో పెరిగిన ఏ బిడ్డా చెడు ఫలం కానేరదు. తలిదండ్రులకు క్షోభ మిగల్చదు. అట్టి కుటుంబాలే ఈ లోకంలో సుఖసంతోషానందాలను అనుభవిస్తాయి. తమకున్నదాంతోనే సంతృప్తి చెందుటే తమ సంతోషానికి కారణమని లోకానికి ఎలుగెత్తి చూటుతాయి. మన ప్రభువైన యేసుక్రీస్తు లోకానికిచ్చిన వాక్యమైన బైబిలు సారాంశమిదే. దాన్నే ఆయన తన బ్రతుకుకాలంలో ఆచరణలో చూపారు. ఎవరెలా ఫలిస్తున్నారో సుళువుగా తెలుసుకొనేందుకు వారు ఫలించిన ఫలాలను చూడాలని యేసు మనకు నాడే చెప్పారు.

**మంచి చెట్టు 'కాని ఫలములు' ఫలింపనేరదు. పనికిమాలిన చెట్టు మంచి ఫలములు ఫలింపనేరదు. మంచి ఫలములు ఫలింపని ప్రతిచెట్టు నరకబడి అగ్నిలో వేయబడును. కాబట్టి మీరు 'వారి ఫలములవలన' వారిని తెలిసికొందురు.** ★

"ప్రభువు వాక్యము శ్రీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



**భూ**మ్మీద జీవం ఆవిర్భవించి నేటికి కొన్ని కోట్ల సంవత్సరాలైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే మనిషి పుట్టి అనేక వేల సంవత్సరాలైందని చెబుతున్నారు. క్రైస్తవుల్లో కూడా కొందరు పండితులు మనిషి భూమ్మీద పుట్టి 6 వేల సంవత్సరాలైందని చెప్పుట మనం వింటున్నాం. అది ముమ్మాటికి అబద్ధం. ఆవిర్భవించి ఎన్నివేల సంవత్సరాలైనా మనిషి ప్రయాణం మాత్రం ఆగలేదు. మొదట పుట్టిన ఆదాము, హవ్వలనుండి నేడు పుట్టిన మనిషి వరకు ఒక చోటి నుండి మరోచోటికి ప్రయాణిస్తూనే ఉన్నారు. ఎందుకలా ప్రయాణిస్తున్నారని ఆలోచిస్తే ప్రారంభంలో దేవుడు పలికిన మాటకు నెరవేర్పే అది. ఆనాటినుండి నేటికీ మనిషి సాగిస్తున్న ప్రయాణం ఆగుట లేదు. ఆగదుకూడా. **'మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించండి'** అన్న దేవుడు మాటకు నెరవేర్పే ఈ ప్రయాణం. ఇందునుబట్టి దేవుని మాట ఎంతైనా నమ్మదగినది, నిత్యమైనదనుట నిర్వివాదం. దేవుడు పలికిన మాటలో ఎంత అద్భుతం దాగివుందో ఓసారి చూద్దాం.

నేడు గొప్ప దేశాలుగా కీర్తించబడుతున్న వాటిని చూచి అనేకులు మురిసిపోతుండుట మనకు తెలిసిందే. ఆ దేశాలు అభివృద్ధి పథంలో నడుచుట చూచి మరికొన్ని దేశాలు ఓర్వలేకుండుటా వింటున్నాం. కాని ఆయా దేశాలు కొన్ని వేల సంవత్సరాల క్రితం మరుగున పడినవే సుమా! మనిషి సాగించిన ప్రయాణంలో కనుగొన్న దేశాలని మన పాఠ్యాంశాల్లో చదువుకున్నాం. దేవుని మాట ప్రకారం మనిషి ప్రయాణించకపోతే ఆ దేశాలు కనుగొనబడేవా? లేదనే చెప్పాలి. ప్రయాణిస్తున్నందువల్లే నేడు అనేక దేశాలు వెలుగుచూచాయి. కాదనగలవారెవరు? అంతేకాకుండా మనిషి వేస్తున్న ప్రతీ అడుగులో ఎన్నో క్రొత్త సంగతులను లోకానికి చెపుతున్నాడు. మనుష్యావిర్భావం నుండి నేటి వరకు ప్రయాణం సాగిస్తూనే ఉన్నాడు. ఏనాటికీ ఆపడు కూడా. ఎందుకంటే అది దైవచిత్తం.

చూచారుగా! దేవుని మాట మనుష్యుల్లో ఎలా నెరవేరుతుందో. మనిషిలో కదలికలు లేనిచో వారిని శవంగా పరిగణిస్తారు. అందుకే పుట్టిన శిశువు విషయంలో కూడా కదలికల ద్వారానే జీవం ఉందో లేదోనని ధృవీకరిస్తున్నారు. ఇందును బట్టి కదలికలు ఉంటేనే జీవం ఉందని అర్థం. ఈ విశ్వంలో ప్రతిదానికి కదలికలు ఉన్నాయని మనకు తెలుసు. కదలికలు లేకపోతే జీవం లేనట్లేనని గ్రహించాలి. మనకు నివాసయోగ్యమైన భూమి నుండి మన కాళ్లక్రింద ఉన్న ఇసుక రేణువు వరకు జీవిం కలిగి ఉన్నాయని గమనించాలి. దేవుని మాటవల్ల ఏర్పడ్డ అవే మనకెంతో ఉపకరిస్తున్నాయి. మరి మనిషి కదలికలు? ఈ లోక విజ్ఞానం వైపా? లేకా దేవుని జ్ఞానం వైపా? మనిషి విజ్ఞానానికి కారణం ఈ సృష్టే. విజ్ఞానాన్ని సముపార్జించుకుంటున్న మనిషి సృష్టిని సృజించిన దేవుని జ్ఞానాన్ని, ఆయన ప్రేమను కనుగొనలేకుండుట ఎంతో బాధాకరం. మనిషి విజ్ఞానాన్నే గొప్పదిగా చూస్తున్నాడే గాని సమస్త సృష్టిని సృజించిన దేవుని జ్ఞానాన్ని కనుగొనుటకు ప్రయాణం చేయలేకపోతున్నాడు. చివరకు దేవునికే దూరమైపోతున్నాడు. ఇది సమంజసమా? పుట్టి సంవత్సరమైన బిడ్డ బుడిబుడి అడుగులు వేస్తూ నడుస్తుంటే తల్లిదండ్రులు చూచి ఎంత ఆనంద పడుతుంటారో చూస్తున్నాం. ఇంకా పూర్తిగా నడవకుండానే ఆ బిడ్డ పాదాలకు చెప్పులు, షూలు ఇలా ఎన్నో రకాల వస్తుసముదాయాన్ని సమకూర్చుతుంటారు. ఆ బిడ్డ ఎదుగుతున్నకొలది సైకిల్, బైక్, కారు ఇలా అనేక సౌకార్యలను ఎంతో ఇష్టంగా బిడ్డకు బహూకరిస్తుంటారు. ఆ తల్లిదండ్రులను ఆ బిడ్డ కొంతకాలానికి పట్టించుకోకపోతే ఎంత వేదన చెందుతారో మాటల్లో చెప్పలేనిది. ఈ భూమ్మీద ఒకరో, ఇద్దరో బిడ్డలు కలిగియున్న తల్లిదండ్రులే ఇంత వేదనకు గురియైతే.. అనేకమంది చూపిస్తున్న అవిధేయతకు దేవాది దేవుడు ఇంకెంత బాధపడతారో ఓసారి ఆలోచించండి. ఆ బాధను ఊహించగలమా? ఊహించే సామర్థ్యం మన మెదడుకు లేదు. ఆ బాధ వర్ణించలేము. దేవుడు తన మార్గంలో నడుస్తున్న బిడ్డలను చూచి ఎంత సంతోషపడతాడో, తన మార్గానికి వ్యతిరేకంగా నడుస్తున్నవారిని చూచి అంతకుమించి వేదన చెందుతారు. ఆ వేదనను తెలియజేయుటకే 2 వేల సంవత్సరాల క్రితం యేసుక్రీస్తు భూమ్మీదకు వచ్చారు. ఆయన ప్రయాణం దేవునిలో సాగించారు. ఆయన చూపిన మార్గం వలన ఆయన్ను శకపురుషునిగా లోకం గుర్తించింది. మనం పూజార్హునిగా పూజిస్తున్నాం. ఆయన దేవునిలో బలంగా ప్రయాణించింది కొంతకాలమే. తద్వారా ప్రపంచాన్ని శాసించే హక్కు యేసుక్రీస్తుకు దేవునివలన సంక్రమించిందని మనం ఘనంగా ప్రకటిస్తున్నాం. అందువల్ల ఆయన అడుగుజాడల్లో నడిచే వారికీ ఆ ఘనత సంప్రాప్తమగుట వివేచించు వారికి ఆశ్చర్యం కల్గించకమానదు. నేడు క్రీస్తు శకం క్రీస్తు పూర్వం అని చరిత్రను రెండుగా విభజించి చదువుకుంటున్నామంటే దానిక్కారణం మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని మార్గంలో నిస్వార్థంగా నడచుటే. ఆయనకే కాకుండా దేవుని మార్గంలో నడిచే ప్రతివారికి గుర్తింపు రావటం ఖాయం. అది దేవుని నుండి పొందే ఆశీర్వాదం కూడా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

# SHAPING HISTORY THROUGH PRAYER AND FASTING

## These are the thoughts of God.... Through His servant ***Derrick Prince***

If we turn to the history records of the Old Testament we find a number of occasions where collective Fasting and Prayer brought forth dramatic changes.

1. Jeshovashapath conquered with out fighting.
2. Ezra (the Scribe) obtains safe conduct by God's power.
3. Esther transforms disaster into a great triumph.
4. Nineveh spreads from the judgment.

The same principles apply even today. Prayer and fasting prepares for God's latter rain. The pattern of Daniel's intercession is an illumintry example of this is found in the intercessory ministry of Daniel. (Daniel 9: 3-3)

Daniels renewed deter mination was wonderfully expressed in his own works.

"I set my face unto the Lord" to seek by prayer and supplications with fasting..............

His actual prayer was recorded in verse 5-7.

His cry was "we have sinned and committed iniquity, oh Lord, righteousness belongth unto thee, unto us confession. Thus Daniel's prayer made a great impact on Nebuchazer by his own involvement. This is expressed in 2 Chronicles 7: 14

On the day of Pentecost when the Holy Spirit was poured up.... This verse of Joel was quoted by peter- Acts 2: 16-17


Bishop M.A.Paul

Between the passage in Joel and that in Acts, there is one significant difference where Joel said ..... "It shall come to pass afterward" "Peter said, "It shall come to pass in the last days"

The day of Pentecost - marked the beginning of the period-defined in the scriptures, "as last days" It is still continues ... until the present age closer.

In this connection, it is very important also to note that out pouring of the Holy Spirit predicted by Joel was to be divided into 2 main phases - "THE FORMER RAIN" AND "THE LATTER RAIN" this is stated in Joel 2:23 God will cause to come down for you the rain, the former rain and the latter rain in the first month.

Now if we turn back to Joel 2:28 and it shall come to pass afterward that I will pour out my Spirit upon all flesh. When Peter said - "In the last days" Joel said "afterwards" in order to understand the total message of Joel - Joel 1: 14 sanctify ye a fast, call a solemn assembly, gather the elders, and all the inhabitants of the land into the house of the Lord your God and cry unto the Lord. To solemnly here mean "to set apart" God's call to a fasting is absolutely necessary.

Joel 2: 12 ... Therefore also now saith the Lord, turn ye even to me with all your heart, with fasting and with weeping.

Joel 2:15 .. The call to fasting comes the third time "Blow the trumpet in Zion, sanctify a fast call a solemn assembly.

The passage continues........... Joel 2:16-17

Gather the people sanctify the congregation, assemble the elders, gather the children and those that suck the breasts, let the Priest. The minister of the Lord weeps between the porch and alter.

Three times in these verse of Joel, God called His people to fasting- than there follows the promise "Afterward I will pour out my Spirit upon all flesh" Verse-28

In this respect our position to day is closely parallel to that of Daniel at the begning of the reign of King Darius. He saw Gods hands moving in the political situation. He saw from the scriptures that Gods time had come for the restoration of His people.

Only in this was God's promise being brought to them............... fulfillment.

The eternal purpose of God in Daniels day was restoration. God was moving to bring His people back into the inheritance that they had lost through disobedience. The same is true today. The out pouring of the Holy Spirit is God's appointed means God restoration. God declared this - Joel 2:25 I will restore to you the years that the Locust hath eaten.

Three and a half centuries ago the Church experienced reformation. Today God is no longer concerned with reformation, His purpose is a total restoration.

The former rain - brought in to bring a Church that satisfied the divine standards of purity, power and order. The latter rain will restore the church to the same standards. Than and only will the Church be able to fulfill its destiny in the world.

This is the end towards which God is now working.

**CHRISTAVANAADU**

WhatsApp : **8333012184**

**Web Site**

**www.christavanaadu.weebly.com**

E-Mail :

christavanaadu@gmail.com

christavanaadu1@yahoo.co.in

**టిప్స్ :** ● ఆకుపచ్చగా ఉండే కాయగూరలను వండేటప్పుడు నూనెలో చిటికెడు పసుపువేస్తే వండాక వాటి సహజరంగు నిలిచే ఉంటుంది.

● భోజనం అయిన తర్వాత చిన్న బెల్లం ముక్కను నమిలితే ఉదరంలో వాయువు చేరదు.

● కళ్ళజోడు అద్దాలమీద ఒక చుక్క వెనిగర్ వేసి మెత్తని బట్టతో లేదా పేపర్‌తో తుడిస్తే శుభ్రంగా ఉంటాయి.

వేసవిలో కూరగాయలు త్వరగా వడలిపోకుండా ఉండా లంటే తడి వస్త్రంలో చుట్టి.. అప్పుడప్పుడు నీళ్లు చల్లుతుంటే వారంరోజుల పాటు తాజాగా ఉంటాయి.

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును


❖ 1980 వరకూ భూటాన్‌లో ఒక్క టెలిఫోన్ కూడా ఉండేది కాదు.


❖ పాముల్లో అతివేగంగా ప్రయాణించేది బ్లాక్ మాంబా. ఇది గంటకు ఎనిమిది మైళ్లు ఆగకుండా వెల్తుంది.

❖ బ్లూబర్డ్స్ బ్లూ కలర్‌ను చూడలేవు.




❖ ఆవులకు సంగీతాన్ని వినిపిస్తూ పాలు పితికితే అవి మామూలుగా ఇచ్చే పాలకంటే ఎక్కువిస్తాయట. చాలామంది డైరీ ఫారం యజమానులు ఈ పద్ధతి పాటిస్తుంటారట కూడా.

❖ తైవాన్‌లోని ఒక కంపెనీ గోధుమలతో ప్లేట్స్ తయారు చేస్తోంది. అందులో వడ్డించిన పదార్థాలతో పాటు ప్లేటును కూడా భోంచేయవచ్చు.

❖ బెల్జియంలో 55 శాతం పార్లమెంటు సభ్యులు స్త్రీలే. అక్కడ స్త్రీలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం కల్పించే ప్రక్రియ మొదలైంది 1921లో.

❖ ప్రపంచంలో పెంపుడు కుక్కలకు, పిల్లులకు ఆహారం కోసం వెచ్చిస్తున్న ఖర్చు సంవత్సరానికి ఏడు వందల కోట్లు.


❖ ఒంటె నీళ్ళు లేకుండా ఎక్కువ రోజులు బ్రతుకగలదు. ఒంటే కాకుండా నీళ్లు లేకుండా ఎక్కువ రోజులు జిరాఫీ కూడా బ్రతుకుతుంది.


❖ టిమ్ ఫ్లోక్ అనే కార్ రేస్ ఆటగాడు తన కారులో ఓ కోతిని కూడా కూర్చో బెట్టుకునేవాడు. చాలాసార్లు విజయం సాధించటంతో అదో సెంటిమెంట్ అయ్యిందేమో!

❖ కిల్లర్ వేల్ గుండె నీటిలోపల నిమిషానికి ముప్పై సార్లు కొట్టుకుంది. అదే నీటిపైకి వస్తే నిమిషానికి అరవై సార్లు కొట్టుకుంటుంది.

❖ మొట్టమొదట రైల్వే అండర్‌గ్రౌండ్ తవ్వింది లండన్ నగరంలో. దాని పొడవు 253 మైళ్లు.


❖ మొదటిసారిగా వేలిముద్రల ఆధారంగా నేరస్థులను పట్టుకుంది స్కాట్‌లాండ్ యార్డ్ పోలీసులు. 1901లో 'బ్రిటీష్ ఇండియా ఫోర్స్' ఈ విజయం సాధించింది.



❖ సాఫ్ట్ డ్రింక్స్ ఎక్కువగా వినియోగించే దేశం స్విట్జర్‌లేండ్.


❖ ఆకాశం నుండి భూమిమీద పడే వాన చినుకు వేగం సెకనుకు 9.8 న్యూటన్ మీటర్లు. భూమ్యాకర్షణ శక్తిని కనుగొన్నది న్యూటనే కాబట్టి ఇలాంటి భూమ్యాకర్షణ శక్తి సంబంధిత వేగాన్ని కొలవటానికి 'న్యూటన్ మీటరు' లను కొలబద్దలుగా వాడతారు.

❖ బ్రెజిల్‌లోని ఓ పురాతన రోడ్డులో ఒకదాని పక్కన ఇంకొకటి... అలా ఒకేసారి 160 కార్లు ప్రయాణించగలవు. ప్రపంచంలో ఇదే వెడల్పాటి రోడ్డు.

❖ క్షీరదాల జాతికి చెందిన జీవులలో మగ వాటి కంటే ఆడ జీవులే ఎక్కువ కాలం బ్రతుకుతాయి.

## ఆస్తుల అమ్మకాల్లో...
# డా. విల్సన్ ప్రమేయం లేదు!


డా.టి.విల్సన్ (విశాఖపట్నం)

సేవ రాజమహేంద్రవరం నుంచి జిల్లాలు దాటి ఒడిస్సా రాష్ట్రంలోను జరిగేది. అప్పుడేర్పడిన సహవాసం బిషప్ జోసఫ్ మరణం వరకూ బాగానే సాగింది. జోసఫ్ దంపతులు బ్రతికున్నప్పుడే స్నేహితుల ప్రోద్భలం వల్ల వారి కుమారుడు రెవ.విజయ సునంద్ అప్పులు చేసారు. అది బహిరంగ రహస్యమే. కోర్టు గొడవలను బట్టి అప్పులు చేయవలసి వచ్చింది. వాటిని తీర్చడానికి, సేవను బలపరచి, కొనసాగించడానికి మరోవిధమైన ఆర్థిక సహాయం లేనందువల్ల ఆ ఆస్థిని అమ్మవలసి వచ్చింది. అంతేగాని, దేవుని సొమ్ము దుర్వినియోగం చేయడానికి మాత్రం కాదు. ఆ సంగతి వారిని గురించి ఆ మాత్రం ఈ మాత్రం తెలిసినవారందరికీ తెలుసు. చర్చ్ ఆఫ గాడ్ ఆఫ ప్రాఫసి సంస్థ 'బిషప్ జోసఫ్స్ చర్చ్' గా బిషప్ జోసఫ్ శ్రీమతి బ్రతికున్నప్పుడే నామకరణం చేయబడింది. రెవ.విజయ సునంద్ పరిస్థితి అలా ఉండగానే ఆయన తల్లికూడా మరణించారు. అప్పట్నుంచి సంఘంలో కొందరు రకరకాల ప్రచారాలు జరిపేవారు. అందుకు పర్యవసానంగానే సంఘంలో చీలికలొచ్చాయి. అయినా సరే సుమారు 100మంది వరకు వస్తున్నారని, వారితోనే కాపరి శ్రీమతి సోని సునంద్ ఆరాధన జరుపుతున్నారన్నది ఇప్పుడు బిషప్ జోసఫ్ చర్చ్‌ని ఎవరు దర్శించినా తెలుస్తుంది. బిషప్ జోసఫ్ దంపతుల కోడలు శ్రీమతి సోని సునంద్ సంఘకాపరిగా ఉంటూ తన మామ స్థాపించిన సేవను నిలబెట్టాలన్న తపనతో అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఓ వైపు తన భర్తను ఆరోగ్యపరంగా బాగుచేసుకొంటూ.. మరో ప్రక్క ఉన్న ఆస్తులనైనా కాపాడుకోవాలన్న ఆశతో ఆమె ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే ఉన్నారు.

శ్రీమతి సోని సునంద్ తండ్రియైన డా.టి.విల్సన్ విశాఖలో ఓ ఫెలోషిప్ కు అధ్యక్షులు. తన కుమార్తె మంచి సేవకుల కుటుంబానికి వివాహంతో వెళ్లిందన్న సంతోషాన్ని కొన్నాళ్లైనా అనుభవించలేకపోయానన్నారు. కుమార్తె వైవాహిక జీవితంలో ఏర్పడిన పరిణామాలను బట్టి ఎన్నో నిద్రలేని రాత్రులను గడిపానన్నారు డా.టి.విల్సన్! కుమార్తె జీవితం సేవలో రాణించాలని, కుటుంబం మరింత గొప్పగా సేవచేయాలని నిరంతరం కన్నీళ్లతోనే ప్రార్థించేవాడిని. ఫెలోషిప్ అధ్యక్షునిగా కూడా ఆయన ఏనాడూ 'డబ్బు' లెక్కల్లో వేలు పెట్టలేదని, అలాంటి వ్యక్తిపై ఇలాంటి అభియోగాలు రావడం మాకాశ్చర్యాన్ని కలిగించిందని కొందరు కాపర్లు అంటున్నారు.

బిషప్ జోసఫ్ దంపతుల కుమారుడు రెవ.విజయ సునంద్, శ్రీమతి సోని సునంద్ దంపతులు తమ పితరులు సంపాదించినదాన్ని కాపాడుకొంటూనే, అవసరాన్ని బట్టి తప్పనిసరి పరిస్థితుల్లో కోర్టు తదితర ఖర్చుల నిమిత్తం కొన్ని ఆస్తులను లీజు లేక అమ్మాల్సి వచ్చింది. ఈ గొడవలకు ముందే శ్రీమతి జోసఫ్ బ్రతికున్నప్పుడే విదేశీ సహకారం నిలిచిపోయింది. ఉన్న ఆస్తులనూ ఆక్రమించుకోవడానికి చాలా ప్రయత్నాలే జరుగుతున్నాయి. మరికొన్ని కోర్టులు ఇచ్చే తీర్పుకై ఎదురుచూస్తున్నాయి. ఏం జరిగినా దేవుని చిత్తమేనన్నది మా నమ్మకం.

ప్రస్తుతం జరుగుతున్న ఈ వివాదంలో శ్రీమతి సోని సునంద్ తండ్రియైన రెవ.టి.విల్సన్ ప్రాత్ర ఏమీ లేకున్నా.. ఎంతో ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం మాకాశ్చర్యం గొలిపిందని ఆ సంఘ విశ్వాసులు అంటున్నారు. ఏ తండ్రికైనా తన కుమార్తె జీవితంపై ఆ మాత్రం ఆసక్తి ఉండదా? వారి కుటుంబం బాగుండాలని, సేవ బలంగా చేయాలని ఆయన కోరుట తప్పా? అనీ వారు ప్రశ్నిస్తున్నారు. ఆయన విశాఖలో ప్రముఖ సేవకుల్లో ఒకరు. కాబట్టే సేవను గురించే ఆయన ఆలోచించేవారు. ఓ తండ్రిగా.. పెద్దగా సలహాలిచ్చుట మాత్రమే మాకు తెలుసు. ఆయన ఏనాడూ ఆర్థికలావాదేవీల్లో పాల్గొనుట మేమెరుగము అంటున్నారు ఇప్పుడు కొందరు.

**(దీనిపై వచ్చే స్పందనలను బట్టి మరింత వివరాలు అందిస్తాం. - ఎడిటర్)**



**నా తల్లిదండ్రులు బిషప్ జోసఫ్ దంపతులు ఎంతో భక్తిగలవారు. సేవలో ఎందర్నో బలపరచారు. మరెందరికో విద్యాబుద్ధులు నేర్పారు. నా అవిధేయత వల్ల దేవునికి కాస్త దూరమయ్యా. అందుకు తగ్గ ఫలితమనుభవించా. తీవ్ర అనారోగ్యంపాలైనప్పుడు నా తలిదండ్రులలోటు తెలియనివ్వకుండా.. తమ ఇంట్లో నన్ను చేర్చుకుని ఆరోగ్యం కుదుటపడేవరకు సేవలందించారు నా అత్తామామలు. దైవజనుల ప్రవర్తన, ప్రార్థనా జీవితాలు ఎలా ఉంటాయోనన్నది నాకు ఆ సమయాన అర్థమయ్యేట్లు చేసాడు దేవుడు. నా వల్ల వారెంతో మానసిక క్షోభననుభవించారు. అయినా మా జీవితాలను చక్కదిద్దారు. దేవునిలో నిలబెట్టారు. నేడు నాలో కలిగిన ఈ మార్పే అందుకు సాక్ష్యం. ఎన్నో కష్టనష్టాలను ఓర్చిన నా శ్రీమతి నేడు సేవలో బలంగా వాడబడుతున్న విధానం చూస్తే నాకే ఆశ్చర్యం కలుగుతోంది. నా తల్లిదండ్రులు ఆమెను తమ కోడలిగా చేసుకోవడంలో వారి దూర దృష్టికి నేనెంతో రుణస్తుడను. జ్ఞానవంతురాలు తన ఇల్లును కట్టుకొనును అన్న దేవుని మాటను నెరవేరుస్తున్న నా శ్రీమతి, నా అత్తమామలు నేడు సేవలో నాకోబలమై ఉన్నారు. ఆస్తుల అమ్మకం విషయంలో నా అత్తమామల ప్రమేయం లేదన్నారు సునంద్. అలాగే ఈ విషయంలో కోయంబత్తూరుకు చెందిన ఓ ప్రముఖ సేవకులు మాకన్నివిధాలా సహకరించారు.. మమ్మల్ని వెన్నంటి నడిపారు.. నడుపుతూనే ఉన్నారు. వారికి మేమెంతో రుణస్తులము అని సోని సునంద్ దంపతులు సంతోషంగా తెలిపారు. బిషప్ జోసఫ్ దంపతులు నా తల్లిదండ్రులవడం దేవుని సంకల్పం. నేడు ఆయన పేరున నడుస్తున్న 'బిషప్ జోసఫ్ చర్చ్' గతం కంటే మిన్నగా దేవుని సేవలో వర్థిల్లేట్లు మేం శ్రమిస్తాం. అందుకు విశ్వాసుల, పెద్దల ప్రార్థనా సహకారాలూ మాకవసరం అన్నారాదంపతులు.**

25th Anniversary



Soldiers of Christ Ministries India


*Please Come & be Blessed*

Krupa Nidhi Fellowship

Every Sunday & Friday 5.pm at Parsigutta X Road above Abhishek Hospital

**REV.DR.K.J.UDAY ROY BHUSHAN,** *Prophet for grace period, Founder / President of Soldiers of Christ Ministries India, C.E.O. of Little Soldiers Foundation. Cell : 9391080522 / 8801441277*

# క్రీస్తు నామము


బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల చీపురుపల్లి

**కొ**త్త నిబంధన చదువునపుడు అందు క్రీస్తునామము అనేక మారులు చెప్పబడియుండుట వలన మనం ఆశ్చర్యపడవచ్చు. పేరు ప్రాముఖ్యం కాదని, దానిలో యేమియు లేదని కొందరు వాదింతురు. కొన్ని నామముల యెడల యిది సత్యమే కావచ్చుగాని ప్రభువు నామమట్టిది కాదు. ఈ విషయంలో మనం క్రింది సంగతులను గమనించుదాం.

1.దేవుని ప్రజలొక క్రొత్త నామమును బట్టి పలువబడుదురని యెషయా 62:2లో మనం చూడగలం. క్రొత్త నిబంధనలో సంఘము క్రీస్తు నామము ధరించవలెనని (రోమా 16:16 & 1 కొరింథీ 12:13), వ్యక్తి గత సభ్యులు క్రైస్తవులుగ పిలువబడవలెననియు (అపొ.కా. 11:26) కనుగొనగలం.

2. కుటుంబ నామం : ఎఫెసీ 3:14–19లో పౌలు యిట్లు పలికెను – " ఈ హేతువు చేత పరలోకము నందును, భూమి మీదను ఉన్న ప్రతికుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్ళూని... ప్రార్థించుచున్నాను."

3. సంఘం క్రీస్తు యొక్క పెండ్లికుమార్తెయని చెప్పబడినది. పెండ్లి కుమార్తె ఆయనపేరును ధరించును (ప్రకటన 21:9, 22:17). క్రీస్తుకు ఒకే ఒక్క పెండ్లి కుమార్తె యున్నది. ఆయన తిరిగి వచ్చినప్పుడు ఆయన నామమును ధరించిన దాని కొరకు వచ్చును (ఎఫెసీ 5:27)

4. ఆయన నామం ప్రతినామమునకు పై నామం. "అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలు యేసు నామమున వంగునట్లును ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువనరి ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతినామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను" (ఫిలిప్పీ 2:9–11)

5.క్రీస్తునామంలో నమ్మకముంచవలె. "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలుసుకొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (1యోహాను 5:13).

6.క్రీస్తు నామమును ఒప్పుకొనవలె. "ప్రభువు నామమును ఒప్పుకొనుప్రతివాడు దుర్నీతినుండి తొలగిపోవలెను" (2తిమెతి 2:19)

7. మారుమనస్సు పొంది క్రీస్తునామమున బాప్తిస్మము పొందవలె. "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరమును పొందుదురు" (అపో.కా. 2:38)

8. ప్రభువు నామమున ఆరాధనకు కూడుకొనవలె. "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని" క్రీస్తు చెప్పెను. (మత్తయి 18:20).

9.సమస్తమును ఆయన నామమున చేయవలె. "మరియు మాటచేతగాని, క్రియ చేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి (కొలస్స 3:17)

10. నీతిమంతులు ఆయన నామమును బట్టి హింసింపబడుదురు. "మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు. అంతము వరకును సహించినవాడు రక్షింపబడును" (మత్తయి 10:22).

11. క్రీస్తు నామమున ప్రార్థన చేయవలె. " మీరు నా నామమున దేనినడుగుదురో తండ్రి కుమారుని యందు యహిమ పరచుటకై దానిని చేయును" (యెహాను 14:13).

12.క్రీస్తు నామంను దూషించరాదు. "మీకు పెట్టబడిన శ్రేష్టమైన నామమును దూషించువారు వీరేగదా?" (యాకోబు 2:7).

13. పాపక్షమాపణ క్రీస్తు నామమున దొరకును. "చిన్నపిల్లలారా, ఆయన నామమును బట్టి మీ పాపములు క్షమించబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను (1 యోహాను 2:1).

14. ఆయన నామమున కృషిచేయవలె. " నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయలేదనియు నేనెరుగుదును" (ప్రకటన 2:3)

15. క్రీస్తు నామం ద్వారా నిత్యజీవం కలుగును. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను" (యోహాను 20:13).

కావున క్రీస్తు నామము ఎంత ప్రాముఖ్యమైనదో గ్రహించగలము. ఇది నిజము గనుక మనము వ్యక్తిగతంగాను సంఘపరంగాను క్రీస్తు నామమును ధరించుట అలత్యవసరము. క్రీస్తు సంఘసభ్యులనగా క్రైస్తవులనియే తెలియును గదా!

**టిప్స్**

- * కిటికీలు, గోడలపై ఉన్న క్రేయాన్ గీతలు తొలగిపోవాలంటే.. వాటిపై టూత్‌పేస్ట్ రుద్ది, పొడివస్త్రంతో నెమ్మదిగా తుడిచి చూడండి.
- * గాజు వస్తువులు కొత్తవాటిలా కన్పించా లంటే.. గోరువెచ్చని నీటిలో కొంచెం మొక్కజొన్న పిండి వేసి ఆ వస్తువులను పావుగంట నానబెట్టి ఆ తరువాత పొడివస్త్రంతో తుడవాలి.
- * ఉల్లిపాయ, వెల్లుల్లి తరగగానే చేతుల్ని వంట సోడాతో శుభ్రంచేసుకొంటే.. ఆ పదార్థాల తాలూకు వాసన రాదు.
- * మార్బుల్ నేల అందంగా మెరవాలంటే.. నీటితో తుడిచే ముందు కాస్త బోరిక్ పొడి చల్లి చూడండి.
- * టమాటాలను వండటానికి ముందు పదినిమిషాల పాటు వేడి నీటిలో నానబెడితే.. వంటకాలు రుచిగా ఉంటాయి.
- * చెక్క ఉపరితలం మీద గీతలు పడితే.. ఆ ప్రాంతంలో మైనం రాయండి.

'క్రైస్తవనాడు' పేపర్లు మీరు మిస్సయ్యారా? అయితే ఈ వెబ్‌సైట్‌ను దర్శించండి
www.christavanaadu.weebly.com



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్భోధకులకు చెక్ పెట్టే....?!**
**అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# అతిశయం

**అతిశయించువాడు "ప్రభువు" నందే అతిశయింపవలెను. ★**

పై వాక్యం ద్వారా బైబిలు ఎంతో స్పష్టంగా చెప్తుంది క్రైస్తవులు అతిశియించవచ్చని. బైబిలు ద్వారా దేవుడు మనకిచ్చిన ఇట్టి ఆధిక్యతను మనం ఎలా సద్వినియోగపర్చుకోవాలని ఎరుగుటయే ఈవ్యాసోద్దేశయం. క్రైస్తవులకు అతిశయంకూడదని మనమనేకసార్లు బోధల్లో వింటుంటాం. కాబట్టి మనం ఎప్పుడు అతిశయించాలి? ఎప్పుడు అతిశయించకూడదు? లేఖనాలప్రకారం చూస్తూ సాగుదాం. ప్రభువునందు ఎలా అతిశయించాలో తెలియజేయులేఖనం చూడండి.

**.....కాగా "క్రీస్తుయేసును" బట్టి "దేవుని విషయమైన సంగతులలో" నాకు అతిశయాస్పదము కలదు ★**

పై వాక్యం క్రీస్తుయేసుని వల్ల అతిశయించు అవకాశం మనకుంది. అది దేవుని గూర్చి తెలుసుకొనుటకును, తెలియని వారికి తెలియజేయుటలోను మనలో ఇతరులకు కన్పడాలి. అందువల్ల మనకు లోకంలో కలిగిన వస్తువాహన సంబంధ విషయాలలో వాటిని లేనివారితో పోల్చుకుంటూ అతిశయించరాదని తెలుసుకోవాలి. లేఖనం ఏమి చెప్తుంది? క్రీస్తుయేసును బట్టి అనగా శరీరధారియైన వాక్యాన్నిబట్టి అనగా బైబిలునుబట్టి దేవుని సంగతులను సంపూర్ణంగా ఎరగవచ్చును. ఆలాగు మనమెరిగిన సంగతులు ఎంత ఉన్నతమైనవో అనేకులకు తెలియపర్చాలి. మనకు తెలిసిన "సంగతులే" ఎంతో ఉన్నతంగా లోకులకు కన్పడితే, దేవుడెంత ఉన్నతుడో లోకం ఆలోచించుటకు అవకాశం ఇచ్చినవారం మనమే అవగలం.అలా మన మగుట మనకాశీర్వాదం కాదంటారా? ఆలోచించండి!

**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు... జ్ఞాని తన జ్ఞానమును బట్టియు శూరుడు తన శౌర్యమును బట్టియు అతిశయింపకూడదు. ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమును బట్టి అతిశయింపకూడదు. అతిశయించువాడు దేనిని బట్టి అతిశయింపవలెననగా, భూమి మీద కృప చూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసి కొనుటను బట్టియే అతిశయింపలెను; అట్టివాటిలో నేనానందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు. ★**

**అంతేకాదు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము "దేవునియందు" అతిశయ పడుచున్నాము. ★**

**దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయ పడుచున్నాము. ★**

**శ్రమలయందును అతిశయపడుదము ★**

**మమ్మును మేమే మీ యెదుట తిరిగి మెప్పించుకొనుటలేదు గాని హృదయమునందు అతిశయపడక పై రూపమునందే అతిశయపడువారికి ప్రత్యుత్తరమిచ్చుటకు మీకు అధికారము కలుగవలెనని మా విషయమై మీకు అతిశయాస్పదము కలిగించుచున్నాము. ★**

**ఇతరుని బట్టి కాక తనను బట్టియే అతనికి అతిశయము కలుగును. ★**


**మాకు అనుగ్రహించిన అధికారమును గూర్చి నేనొకవేళ కొంచెము అధికముగా అతిశయపడినను నేను సిగ్గుపరచబడను. ★**

అతిశయమును గురించి దేవుడు బయల్పరిచిన అనేక సంగతుల్లో కొన్నింటిని మీరు చదివారు. కాబట్టి ఆ యా లేఖనాలను గౌరవిస్తూ జీవితాన్ని సాగించాలి. అందుకు తగు సహాయం ప్రభువు చేస్తారన్నది లేఖన భరోసా. మనమెప్పుడైనా ఎవరిపైనైనా అతిశయం చూపించాల్సివస్తే లేఖనానుకూలంగానే ఉండాలి సుమా! అతిశయమన్నది మనలో ఎవరికైనా 'లోకంలో' కల్గిన వాటిని బట్టి ఉండరాదన్నది ఎరగాలి. వాక్యంలో ప్రతీ దినం ఎదుగుతూ దేవున్ని మరెక్కువ తెలుసుకుంటుండాలి. అలాంటివారికి అంతటా అన్నిటా దేవుడే సహాయకుడు కాగలరు. అట్టి వారు అతిశయించినను తమకు కల్గిన వాక్యాన్ని బట్టే అతిశయిస్తారనుట నిర్వివాదాంశం.

# ఆస్తులు నేడు క్రీస్తువే? మరి రేపో?!

విశ్వాసుల సొమ్ములు... నేడు దేవుని పేరిట కట్టబడే కట్టడాలు.. సంఘాలు! రేపు ఆయా సేవకుల పిల్లలు, వారి పిల్లలకవి అమ్ముకొనే ఆస్తులు! అలా అమ్ముకున్నోళ్లు అన్నీ జిల్లాల్లోను ఉన్నారు. విశ్వాసులూ... మీ సొమ్ములు సద్వినియోగమయ్యేట్లు చూచుకొనుట మీ బాధ్యతే సుమా! లెక్క అడిగే దేవున్నే మనం కలిగున్నామన్నది మరవొద్దు. మీ లెక్క మీరే 'ఇక్కడే' (నరలోకంలో) అప్పగించాలి. ప్రతిఫలం 'అక్కడ' (పరలోకంలో) దొరుకుతుంది. అందుకు మీరు బ్రతికున్నప్పుడే సరిచూచుకోవాలి. లోటుపాట్లుంటే వాక్యానుసారంగా సరిచేసుకోవాలి – బ్రదర్ వైకెయార్

## మానవ శరీర విశేషాలు మీ కోసం..




- ✣ గుండె రోజుకు **1,03,689** సార్లు కొట్టుకుంటుంది.
- ✣ ఊపిరితిత్తులు రోజుకు **23,045** సార్లు సంకోచ వ్యాకోచాలు జరుపుతాయి.
- ✣ రక్తం నరాల్లో రోజుకు **16,80,000** మైళ్లు ప్రయాణిస్తుంది.
- ✣ గోర్లు రోజుకు **0.00007** అంగుళాల పొడవు పెరుగుతాయి.
- ✣ జుట్టు రోజుకు **0.01715** అంగుళాల పొడవు పెరుగుతుంది.
- ✣ రోజుకు **438** ఘనపుటడుగుల గాలిని శ్వాసిస్తాము.
- ✣ రోజుకు సుమారు **750** మి.లీ. చెమట శరీరం నుండి బయటకొస్తుంది.

## లోకోక్తులు

- ❖ ఒకరిపై చాడీలు చెప్పేవారితో నీవు ఏకీభవిస్తే నీపై కూడా చెప్పడం ప్రారంభిస్తారు. – అబ్రహాం లింకన్.
- ❖ అమ్మ జన్మనిస్తుంది. పుస్తకం జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. అమ్మవంటి పుస్తకాన్ని నిర్లక్ష్యంచేస్తే అమ్మను కూడా నిర్లక్ష్యం చేసినట్లే. – కెల్ల త్రినాథ్.
- ❖ అడగకుండానే చెప్పడం అవివేకం. అడిగితే తెలిసీ చెప్పకపోవడం అహంకారం. – స్వామి వివేకానంద.


## 7 దినములలో పరిశుద్ధ గ్రంథము నేర్చుకొనవచ్చు

| మొదటి దినము | రెండవ దినము | మూడవ దినము | నాలుగవ దినము | ఐదవ దినము | ఆరవ దినము | ఏడవ దినము |
|---|---|---|---|---|---|---|
| ఆది కాండము, ప్రారంభాలు | నిర్గమ కాండము, ధర్మశాస్త్రము | ప్రధాన యాజకత్వము, ప్రవక్తలు | క్రీస్తే ప్రధాన యాజకుడు | అపొస్తలుల క్రియలు విశ్వాసము | వాక్యము స్థిరపరచు బడుట | క్రైస్తవుడు సంఘము రాజ్యము |

ఆసక్తిగలవారు సంప్రదించండి. ఏ ప్రాంత వాసులైనా నేర్చుకొనవచ్చు.
నేర్చుకోగోరినవారు సమయమును సంపూర్తిగా వినియోగించవలెను. ఉచితముగానే నేర్చుకొనవచ్చు.
గ్రంథము, నోట్సు మీవే. ఇచ్చట ఇవ్వబడవు.

ప్రతి అభ్యర్థి ఒక రోజుకి సుమారు 6గం॥ నుంచి 9గం॥ల సమయాన్ని కేటాయించాలి. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి భోజన సదుపాయం మరియు ట్రావెలింగ్ ఇవ్వబడును.



**వాక్యోపదేశకులు :**
బ్రదర్ డి.వి.ఎస్.ప్రకాష్
(క్రీస్తు సంఘ సువార్తికులు), అనకాపల్లి, విశాఖజిల్లా.
సెల్ : 8985645674, 9505497347.

**సమయము :**
ఉ॥ 9 -12గం॥ల వరకు
మ॥ 2 - 5గం॥ల వరకు
సా॥ 6 - 9గం॥ల వరకు

"సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి" (ఎఫెసీ 3:8-11)


# మునిగిపోతున్న పేతుర్లే ఎక్కువ!

అవును, ఈ మాట నిజం. సేవలోకొచ్చిన కొత్తలో చూచేది 'పరలోకం' వైపు.. 'యేసు' వైపే. తర్వాతి దినాల్లో చూచేది మాత్రం 'లోకం' వైపు.. 'కాసు' వైపే. ఇలాంటి సేవకులెందర్నో చూచాం.. చూస్తున్నాం. ఇది దేవునికెంత మాత్రం ఇష్టంలేనిది. పేతురు లోకాన్ని చూచి మునిగిపోతున్నప్పుడు ప్రభువా, నన్ను రక్షించుమని 'కేకలు' వేసాడు. రక్షించబడ్డాడు. 'యేసు'ని గాక 'కాసు'ని చూచి సేవలు చేస్తున్న వారికి అది మాదిరి కావాలి. అలా మారుమనస్సు పొంది ప్రభువుని రక్షించుమని వేడుకుంటే ఎందరో సేవకులు నశించకుండా నేటికీ సేవ చేస్తూండుట మనం చూచి ఉండేవారము. సాతాను అహంభావాన్ని కలిగించుటవల్లే నశించిన ఆయా సేవకులు ప్రభువు వల్ల రక్షించబడలేకపోయారు. సేవలో నశించిపోతున్న వారు సాతాను కలిగించిన అతిశయాన్ని వీడాలి. ప్రభువుని వేడుకోవాలి. సేవలో 'కాసు' వైపు, 'లోకం' వైపు చూడక 'యేసు' వైపు 'పరలోకం' వైపు చూడాలని ఆశిస్తూ... –వైయల్ రవిరాజు

# ఏప్రిల్ ప్రాముఖ్యత.. నాడు!



❖ క్రీ.శ. 1905 లో అల్బర్ట్ ఐన్‌స్టీన్ సాపేక్షసిద్ధాంతాన్ని (థియరీ ఆఫ్ రిలెటివిటీ) ప్రతిపాదించాడు. క్రీ.శ. 1919లో అంతర్జాతీయ కార్మిక సంస్థ స్థాపన.

**ఏప్రిల్ 11**

❖ క్రీ.శ. 1633లో భూమి గుండ్రంగా ఉందన్న కోపర్నికస్ సిద్ధాంతాన్ని బలపరచిన గెలీలియో గెలీలీని రోమ్‌లో మత పెద్దలు విచారించడం మొదలుపెట్టారు.

❖ క్రీ.శ. 1861లో అమెరికా అంతర్యుద్ధం ప్రారంభం. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అబ్రహాం లింకన్ (రిపబ్లికన్) బానిసత్వాన్ని పొడిగించేది లేదనీ, పైపెచ్చు నిషేధిస్తామనీ ప్రకటించడంతో ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 11 రాష్ట్రాలు 'కాన్ఫెడరేట్ స్టేట్స్ ఆఫ్ అమెరికా' పేరుతో ఏకమై అమెరికా నుంచి విడిపోయాయి. నాలుగేళ్ల పాటు సాగిన ఆ అంతర్యుద్ధంలో లింకన్ నాయకత్వంలోని అమెరికా యూనియన్ గెలిచి బానిసత్వాన్ని రద్దు చేసింది.

**ఏప్రిల్ 12**

❖ క్రీ.శ. 1865లో వాషింగ్టన్‌లోని ఫోర్డ్ థియేటర్‌లో నాటకం చూస్తున్న అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్‌ను జాన్‌విల్కీస్ బూత్ వెనక నుంచి తుపాకీతో కాల్చాడు. మార్నాడు ఉదయం 7.22కు లింకన్ మరణించినట్లు ప్రకటించారు.

❖ క్రీ.శ. 1891లో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ జననం.

**ఏప్రిల్ 14**

❖ క్రీ.శ. 1945 రెండో ప్రపంచయుద్ధం – ఇటలీలోని జర్మనీ సైన్యం అమెరికా, రష్యా, బ్రిటన్ తదితర దేశాల నేతృత్వంలోని సంకీర్ణ సైన్యానికి బేషరతుగా లొంగిపోయింది. దీనితో పరాజయం పరిపూర్ణమనుకున్న హిట్లర్ మనసులో ఏం ఆలోచించుకున్నాడో ఏమో... అప్పటికి చాలా ఏళ్లుగా సన్నిహితంగా ఉంటున్న ఇవాబ్రౌన్‌ను పెళ్లిచేసుకున్నాడు. తన ఆస్తులన్నీ పార్టీకి చెందాలని ఆఖరి విల్లు, పొలిటికల్ టెస్టిమెంట్లు చేయించాడు. తాను ఎలా ఆత్మహత్య చేసుకోవాలో సూచించామని వ్యక్తిగత వైద్యుడు వెర్నర్ హస్సేను అడగ్గా సైనేడ్ (విషం) తీసుకుని, తలపై తుపాకీతో కాల్చుకోవాల్సిందిగా అతను సూచించాడు. ఆ సలహా మేకు జర్మనీ డెత్‌స్క్వాడ్ 'ఎస్సెస్' నుంచి సైనేడ్ క్యాప్స్యూల్స్ తెప్పించాడు.

**ఏప్రిల్ 29**

❖ క్రీ.శ.1870 భారతీయ చలన చిత్ర పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే జననం.

**ఏప్రిల్ 30**

శుభవార్త! యూనివర్సల్ చర్చ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శుభవార్త!!!

గ్రేస్ బైబిలు కాలేజ్ ఆహ్వానము

ఇరువాడ - విశాఖ పట్టణము

మీ కుటుంబము నుండి, మీ గ్రామమునుండి మరియు మీ సంఘము నుండి దేవుని సేవ నిమిత్తము బైబిలు కాలేజిలో తర్ఫీదు పొందు నిమిత్తము మీకు మా ప్రత్యేక స్వాగతం...

స్థలము : ఇరువాడ - యు.సి.ఎమ్ క్యాంపస్, పరవాడ ప్రక్కన అచ్యుతాపురము మండలం, విశాఖపట్నం జిల్లా.

ఉపదేశకులు : అనుభవము గల స్వదేశి భక్తులు బోధించెదరు.

కాలపరిమితి : ప్రతీ సంవత్సరము జూన్ నుండి మార్చి వరకు (9నెలలు మాత్రమే) డిశెంబరులో సెలవులు ఇవ్వబడును.

వసతి : స్త్రీలకు వేరుగా, పురుషులకు వేరుగా, భార్య భర్తలకు వేరుగా ప్రత్యేక వసతి ఏర్పాటు చేయబడును.

గమనిక : ఆత్మీయమైన రీతిలో గొప్ప అనుభవముగల భక్తుల ద్వారా తర్ఫీదు జరుగుచున్నది. జూన్ నుండి మార్చి వరకు ట్రైనింగ్ పొందదలచిన వారు వెంటనే సంప్రదించి అప్లికేషన్ పొందండి.

అర్హత : సేవకు పిలుపు మరియు దర్శనం కలిగియుండాలి. మరియు సమర్పణతో జూన్ నెలలోనే తప్పక ప్రవేశం పొందుకోవాలి.

ఆహ్వానించువారు : బిషప్ డి. సంతోష్ బాబు, ప్రిన్సిపల్, పాస్టర్ డి.డేవిడ్ పాల్ భూషణ్, వైస్ ప్రిన్సిపల్.



ఉత్తరముల ద్వారా సంప్రదించు అడ్రస్

గ్రేస్ బైబిల్ కాలేజ్

పోస్ట్ బాక్స్ నెం.16,

గాజువాక, విశాఖపట్టణము

530 026. ఆంధ్రప్రదేశ్

ఫోన్ ద్వారా సంప్రదించు నెంబర్లు

9030534322

9652065780

8008228169

9849558169

7036148074



డా.ధనరాజు కోట

**హైద్రాబాద్‌లో భోజన, వసతి సదుపాయాలు, నామమాత్రపు ఫీజులతో...**

# 2 సం॥ల బైబిలు తర్ఫీదు!

హైద్రాబాద్ : 'లివింగ్ వర్డ్ థియోలాజికల్ కాలేజి' వారు సిటిహెచ్, బిటిహెచ్ కోర్సులను నామమాత్రపు ఫీజులతో అందిస్తున్నారు. భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నారు. రెండు సంవత్సరాల ఈ కోర్సులో చేరేందుకు 10వ, తరగతి పాస్, ఇంటర్ పై చదివిన వారు అర్హులే! నిష్ణాతులైన అధ్యాపకుల బోధనతోబాటు ఫీల్డ్ ట్రైనింగ్ కూడా ఇమిడే ఉంటుంది. పూర్తి ఎక్విప్‌మెంట్‌తో లైబ్రరీ మరియు ఇంటి వాతావరణం ఈ కాలేజీ ప్రత్యేకత. ఇత్యాది సదుపాయాలెన్నో బైబిలు నేర్చుకునే విద్యార్థులకు కల్పిస్తున్నామన్నారు కాలేజీ డైరెక్టర్ డా.ధనరాజు కోట. ఆసక్తిగలవారు సంప్రదించవచ్చని వారు కోరుతున్నారు.

**లివింగ్ వర్డ్ థియోలాజికల్ కాలేజి, ఫ్లాట్ నెం.: 152, నేతాజి నగర్, కప్ర, ఎ.ఎస్.రావు నగర్. హైద్రాబాద్ మరియు 101, వైయంసిఎ కాంప్లెక్స్, సికింద్రాబాద్ - 500 003, తెలంగాణ. ఫోన్ : 040-27804433 / 9849272313**

MARANATHA VEDA PATASALA

మరనాత వేద పాఠశాల

హైదరాబాదు





డా॥ నిరీక్షణ కంచర్ల

డైరెక్టర్ - మరనాత వేద పాఠశాల

రెవ. గుళ్ళపల్లి మోజెస్ చౌదరి

వ్యవస్థాపక అధ్యక్షులు - మరనాత విశ్వాస సమాజము

ఈ క్రింది కోర్సులు ATA ద్వారా గుర్తించబడినవి

| కోర్సు | అర్హత | వ్యవధి |
|---|---|---|
| Dip.Th | 10th పాస్ | 2 సం॥ |
| B.Th | ఇంటర్ పాస్ | 3 సం॥ |

తెలుగు & ఇంగ్లీషు భాషలలో విద్యా బోధన

| | | |
|---|---|---|
| M.Div Distance | B.Th/Any Recog. Degree | 3 Years |





- అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి
- ఆసక్తి గల యువతి యువకులు అప్లికేషన్ నిమిత్తం రూ. 100/- పంపి పొందగలరు
- అప్లికేషన్లు ప్రతి విద్యా సంవత్సరం జూన్ 4 లోపు చేరవలెను

డైరెక్టర్

మరనాత వేద పాఠశాల

రాఘవేంద్రనగర్, కూకట్‌పల్లి

హైదరాబాద్ - 500072

ఫోన్: 9849 746464, 040 6527 6717

స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు

పెయింటింగ్ ఎంబ్రాయిడరి టైలరింగ్ కంప్యూటర్

# మాదిరంటే..?

దేవుని కలిగుండి, ఆయన్నే తమ 'తండ్రి'గా ఇతరులకు పరిచయం చేస్తున్నవారందరూ.. లోకానికి సంబంధించినవేవీ కోరరు. అన్నింట్లోను సంపూర్ణులే! ఎందుకంటే మన తండ్రియైన దేవుడు సంపూర్ణులు. ఈ భావన ఉన్నవారు లోకంలో అందరూ తమ కుటుంబీకులే అంటారు. అట్టి వారికి లోకంలో 'ఇది' లేదు అన్పించదు. 'అది' కావాలి అన్న కోరికా ఉండదు. కలిగి ఉన్నదాంట్లోనే సంతృప్తి కలిగుంటారు. దేవుని పిల్లలుగా, నిర్భయంగా, నిశ్చింతగా జీవిస్తారు. ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకానికి తెలిపిందిదే. దాన్నే ఆయన వెంబడించిన శిష్యులు అనుసరించారు. మాదిరి కనబరిచారు. అదే మనకూ మాదిరి. ఆ మాదిరియే మనము మన కుటుంబీకులకేగాక మన తరంవారికి ఇవ్వగలగాలి. మాదిరంటే..? మన వారికి ఎవర్నో చూపి వారిలా బ్రతకాలి అని చెప్పుటకంటే మనల్నే చూపుకోగలగాలి. అట్టి స్థితికి క్రైస్తవులందరూ రావాలి. అందుకు దేవుని వాక్యాన్ని అనుదినం చదువుతూ గ్రహించాలి. గ్రహించిందాన్ని బ్రతుకులో ఆచరణలో అందరికి తేటగా కన్పడేట్లు చూపగలగాలి. అపుడే లోకానికి మనము క్రైస్తవులంగా.. కాదు కాదు 'క్రీస్తులు' గానే కన్పడగలం! ఏమంటారు?

# దేవుడు – కుటుంబాలకే దేవుడు కాని.. కట్టడాలకు కాదు

నీ కట్టడాలను నీవెంతగా ప్రేమిస్తావో అంతకు మించిన ప్రేమ ఆయనచే నిర్మితమైన మన శరీరంపై ఆయనకుంటుంది. కాబట్టి ఆయన మన శరీరాన్ని రక్షించగలరు.. రక్షిస్తారు.. రక్షిస్తూనే ఉన్నారు. దాన్ని నిలబెట్టుకోవాలన్నా, కాపాడుకోవాలన్నా ఆయన ఉగ్రత రాకుండా చూచుకోవాలి. అందుకు చేయాల్సింది చాలా సులువే! ఈ శరీరంతో ఆయన వల్ల ఇవ్వబడింది ఆయనకోసం, అక్కరలు గల అనేకులకోసం ఖర్చుచేయడమే. దేవుని ప్రేమించు వారికిది చాలా సులువు. కానీ లోకాన్ని ప్రేమించు వారికది బహుకష్టం. ఇట్టివారు తమకివ్వబడినవి అనుభవించక అర్ధాంతరంగా లోకాన్ని వీడుతారు. అందుక్కారణం వారికి దైవరక్షణ, శిక్షణ లేకుండుటేనన్నది బైబిలు చదివి గ్రహించేవారికి, దేవుని లేఖనాలను నిరంతరం ధ్యానించేవారికి ఇట్టే తెలుస్తుంది.



CHRISTAVA NESTAM.COM

Search, associate and strengthen

క్రైస్తవ సహోదరుని కలుసుకునే వేదిక; వెబ్‌సైట్ లిస్టింగ్ కొరకు ఒక సాంఘిక ప్రసారమాధ్యమం

Search Christian friend using the websiteknow the address of listed Christian people by simply calling or messaging below Number @ 8885055999



Make your service Accessible /Visible to everyone by listing it in

www.christavanestam.com

and Create your own page to reach others. You can keep your Videos, Services, Google Map, Photos, Messages



కేవలం 500 రూ॥ లకే వెబ్‌సైట్

సెల్ : 7075000019

బైబిలు అధ్యయన పరిచర్య

నేటి కాలంలో దైవజనులకు, సంఘ విశ్వాసులకు, విద్యార్థులకు అందకుండా మరుగుపడిన లేఖన మూలసత్యాలను వెలికితీసి, దుర్భోధను ఎదిరిస్తూ, ముఖ్యముగా ఇస్లాం దావాప్రచారకులు క్రైస్తవులపై విరజిమ్ముతున్న విషపూరిత భావజాలాలను లేఖనఖడ్గముతో తిప్పి కొట్టి, దైవసిద్ధాంతాలయందు స్థిరపరిచి ఆత్మీయాభివృద్ధికై తోడ్పడి ఆదర్శ క్రైస్తవులుగా తీర్చిదిద్దే నిర్మలమైన లేఖనబద్ధ ప్రసంగాలను, సాహిత్యాన్ని మీరు పొందాలనుకుంటున్నారా? మేము నిర్వహిస్తున్న బైబిలు అధ్యాయన పరిచర్యలో మీ వంతు ఆధ్యాత్మిక సహకారాన్ని అందించగోరువారు తప్పక మమ్మల్ని సంప్రదించగలరు.

-: వివరములకు :-

Sakshi Apologestic Network

మా తెలుగు వీడియోలకై You tube లో "Telugu Christian Voice" అని Type చేయండి.

Website www.sakshitimes.net

Cell No. 9100786511, 9100786512



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.